## క్లుప్తంగా

### ప్రొజెక్టర్ బహూకరణ



**కొడకండ్ల:** మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు గ్రీన్‌కో సోలార్ సంస్థ శుక్రవారం ప్రొజెక్టర్‌ను బహూకరించింది. విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో అన్ని విధాల ఉపయోగకరమైన ప్రొజెక్టర్‌ను పాఠశాలకు అందించడంపై హెచ్‌ఎం శోభ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కొక్కుల రాజశేఖర్, తస్లీమా, సైదమ్మ, నరేష్ పాల్గొన్నారు.

### కాలనీ అభివృద్ధికి కృషి

**స్టేషన్‌ఘన్‌పూర్:** ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలోని శ్రీకృష్ణ కాలనీ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. శివునిపల్లిలోని శ్రీకృష్ణ కాలనీ వార్షికోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉప్పలమ్మ దేవత గుడి వద్ద కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పాలకుర్తి కృష్ణమూర్తిగుప్తా, ప్రధాన కార్యదర్శి పోశాల కృష్ణమూర్తిపటేల్, ఉపాధ్యక్షులుగా పింగిలి భాస్కర్‌పటేల్, శనబోయిన నాగేష్‌ముదిరాజ్, కొలనుపాక హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా గుర్రాల సత్యనారాయణ, కూరపాటి కిరణ్, గుర్రాల శ్రావణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పోశాల సింధూజ, శనబోయిన కల్యాణి, సబిత, సరిత, అరుణ, అఖిల, నవ్యశ్రీ, ఉమాదేవి పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**జనగామ:** విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్య అధ్యక్షుడు బోగారం దయాకర్, లయన్ బత్తిని శ్రీనివాస్ అన్నారు. వీవర్స్‌కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం స్కూల్ బ్యాగులు అందించిన సందర్భంగా వారు మాట్లాడారు. తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చడం పిల్లలు బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, పూర్వ అధ్యక్షుడు నల్ల యాదగిరి, పూర్వ కార్యదర్శి ఎనగందుల లక్ష్మీనారాయణ, గుర్రం నాగరాజు, ఉప్పలయ్య, వెంకటేష్, శంకరయ్య పాల్గొన్నారు.

### పరిచారక పోస్టును భర్తీ చేయాలి



**బచ్చన్నపేట:** కొడవటూర్‌లోని శ్రీ సిద్దేశ్వరాలయంలో ఖాళీగా ఉన్న పరిచారక పోస్టును భర్తీ చేయాలని రిటైర్డ్ అర్చక ఉద్యోగి మఠం సంగమేశ్వర్ కుటుంబ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంగమేశ్వర్ కుమారుడు మఠం ఓంకార్, నందీశ్వర్, చరణ్‌కుమార్, కిషోర్, కోటేశ్వర్, సాయి, మహేష్, సంగమేశ్వర్, జగన్నాథ, లీల, రేణుక, అంబిక, అనసూర్య పాల్గొన్నారు.

### కేసు నమోదు

**జనగామ:** జనగామ పట్టణంలో అప్పులు చేసి ఉడాయించిన వ్యాపారిపై బాధితుడు నీల వెంకటేశ్వర్లు పిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎ స్సై భరత్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ అప్పు చేసి రాత్రికి రాత్రే పారిపోయిన వ్యాపారి నీల వెంకటేశ్వర్ల వద్ద సరుకులు ఇస్తామని నమ్మబలికి ఈ ఏడాది ఏప్రిల్ 29వ తేదీన రూ.1.96లక్షలు అప్పుగా తీసుకున్నాడన్నారు. అప్పు చెల్లించాలని ఒత్తిడి చేయగా, ఈ నెల 16న రూ.2లక్షలకు చెక్కు ఇవ్వగా, 18న డ్రా చేసుకోమని చెప్పాడన్నారు. డ్రా చేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లగా అందులో డబ్బులు లేకపోవడంతో తిరిగి వచ్చాడన్నారు. అదే రోజు సదరు వ్యాపారి రాత్రికి రాత్రే ఉడాయించడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మరికొం తమంది అప్పులిచ్చిన బాధితులు ఉన్నట్లు చెప్పారు.

### వైద్యానికి సాయం



**చిల్పూరు:** రాజవరం గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్యామ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సాయిరాం లారీ ఓనర్లు, డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల రాజశేఖర్ సంఘం ద్వారా శ్యామ్ చికిత్స కోసం శుక్రవారం రూ.1,42,500ల నగదును బాధితునికి అందజేశారు. వడితం యాదగిరి, సంగి రఘు, వంగపండ్ల రాజు, సంగి సతీష్, దన్‌రాకుల కుమార్, దామెర రవి, సలమాదారుడు దండిగ గణపతి తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా లో లెవల్ కాజ్‌వే

- నిత్యం ప్రమాదాలు
- పట్టించుకునే వారు కరువు

**నర్మెట:** నిత్యం వందలాది వాహనాల రాకపోకలు.. జనగామ నుంచి హుస్నాబాద్, కరీంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి.. రేయింబవళ్లు ఎడతెరిపి లేకుండా ఆయిల్ ట్యాంకర్లు, పాల వ్యాన్‌లు, ఇసుక లారీలు, ఆర్టీసి బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు తదితరాలు పదిహేను వందలకు పైమాటే వెళ్తుంటాయి. నర్మెట నుంచి జనగామకు వెళ్లే ప్రధాన రహదారిలో మండలకేంద్రానికి సమీపంలోని లోకాజ్‌వే కోతకు గురై ప్రమాదంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారినపడి గాయాల పాలవుతున్నారు. కార్లకు తిప్పలు తప్పడంలేదు. రాత్రి సమయంలో భారీవాహనాలు ఎదురుగా రావడంతో వాటి లైట్ల వెలుతురుకు ద్విచక్ర వాహనాలు, కార్లు అదుపు తప్పి రోడ్డు ప్రక్కన పొలాల్లోకి దూసుకెళ్తున్నాయి. గతంలో సాక్షి కథనానికి స్పందించిన స్థానిక ఎస్సై నైనాల నగేష్ చొరవతీసుకుని తాత్కాలిక మరమ్మతులు చేయించినా ఇటీవల కురిసిన వర్షాలకు మరింత ప్రమాదకరంగా మారింది రహదారి. వేగంగా వచ్చిన వాహనదారులు ఒక్కసారిగా అదుపుతప్పి పడిపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి రోడ్డును మరమ్మత్తు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతల్లోనుంచి ఇక్కట్లు పడుతూ వెళ్తున్న వాహనదారులు

# స్వర్ణకారుల బంద్ సంపూర్ణం



జనగామ రూరల్: మాట్లాడుతున్న రామేశ్వరాచారి

**జనగామ రూరల్:** కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న స్వర్ణకారులను ఆదుకోవాలని రాష్ట్ర స్వర్ణకార సంఘం ముఖ్య సలహాదారుడు నారోజు రామేశ్వరాచారి కోరారు. శుక్రవారం మార్వాడీ గో బ్యాక్ నినాదంతో పట్టణంలో స్వర్ణకారులు స్వచ్ఛందంగా చేపట్టిన బంద్ సంపూర్ణంగా జరిగింది. బంద్ సందర్భంగా పట్టణంలో ఎలాంటి సంఘటలను జరగకుండా డీసీపీ రాజమహేంద్రనాయక్, సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సైలు బందో బస్తు చేపట్టారు. పట్టణ అధ్యక్షులు వలబోజు చక్రపాణి, మాజీ బులియన్ అధ్యక్షుడు పన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కందుకూరి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సరాబోజు ఆంజనేయులు, కనుకాచారి, చెన్నోజు నగేష్, ఆకోజు ఆంజనేయులు పాల్గొన్నారు

**జేఏసీ నాయకుల ముందస్తు అరెస్టు**

**స్టేషన్‌ఘన్‌పూర్:** మార్వాడీలు గోబ్యాక్ నినాదంతో శుక్రవారం చేపట్టిన బంద్‌ను పురస్కరించుకుని స్టేషన్‌ఘన్‌పూర్ జేఏసీ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌లో భాగంగా ఘన్‌పూర్‌లో జేఏసీ నాయకులు శుక్రవారం షాపులను బంద్ చేపట్టి బైక్ ర్యాలీ చేసేందుకు సన్నద్ధం అవుతుండగా సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ముందస్తు ఎలాంటి సమాచారం లేకుండా బంద్‌లు, ర్యాలీలు చేపట్టవద్దంటూ వారిని అరెస్టు చేశారు. జేఏసీ నాయకులు గన్ను నర్సింహులు, జీడి రమేష్, చింత జగదీష్, మోటం శ్రీనివాస్, మారెడుపాక మోహన్, చీర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా పనుల జాతర



చిల్పూరు: పశువుల కొట్టం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ మాధవీలత

**జనగామ రూరల్/తరిగొప్పుల/బచ్చన్నపేట/జఫర్‌గఢ్/చిల్పూరు/లింగాలఘణపురం:** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అధికారులు అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జీపీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**కొడకండ్ల:** నియోజకవర్గ ప్రగతి, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం ఏడునూతుల, రామవరం గ్రామాల్లో రూ.24 లక్షలతో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు, రూ.కోటితో మొండ్రాయి నుంచి మస్‌పాడ్‌కు నిర్మించే రోడ్డు పనులకు, రూ.96 లక్షలతో చెరువు ముందు తండా నుంచి జాటోత్‌తండా వరకు నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై ఎనలేని విశ్వాసంతో గెలిపించిన ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం ఏడునూతుల గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, అంజయ్య, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

**పాఠశాల అభివృద్ధికి కృషి**

నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తూ పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తానని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఏడునూతులకు వచ్చిన ఎమ్మెల్యేను ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నారబోయిన యాకయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కలిసి ఆమెను సన్మానించి మినరల్ వాటర్ ప్యూరిఫైర్‌ను పాఠశాలకు ఇవ్వాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించింది. కార్యక్రమంలో కమల్‌కుమార్, రాంబాబు, సోమేశ్వర్, భాస్కర్, యాదగిరి, రజిత, మమత, రజిత, విజయలు పాల్గొన్నారు.



కొడకండ్ల: రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**కాంగ్రెస్ హయాంలోనే శాశ్వత ప్రాతిపదికన పనుల జాతర**

**దేవరుప్పుల:** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే శాశ్వత ప్రాతిపదికన పనుల జాతర కొనసాగిందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. కోలుకొండ, కడవెండి, నీర్మాల, కామారెడ్డిగూడెం, దేవరుప్పులలో రూ. 5 కోట్ల 10 లక్షలతో బీటీ రోడ్డు ప్రారంభంతోపాటు కొత్త రోడ్లు, మూడు పల్లె దవాఖానాల నిర్మాణాలకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రావు, ఎంపీడీఓ టి.సురేష్‌కుమార్, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు వడ్లకొండ తార, జిల్లా కార్యదర్శి పాండు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి**

**పాలకుర్తిటౌన్:** గ్రామీణ మహిళ శక్తివంతమైన భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి కీలకమని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన స్త్రీ శక్తి మహిళా భవనాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, అడిషనల్ ఏపీడీ నూరొద్దిన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ,మార్కెట్ చైర్‌పర్సన్ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, కుమారస్వామి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

**పరామర్శ**

**పాలకుర్తి:** మండలంలోని విస్నూరు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాలగాని సోమయ్య తండ్రి నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా, శుక్రవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సత్యనారాయణ, కుమారస్వామి, రాఘవరావు, యాకయ్య, యాకాంతరావు, హరీష్, మహేందర్, ఎండీ అబ్బాస్ అలీ, రమేశ్ ఉన్నారు.

# రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి



మాట్లాడుతున్న ఆశయ్య

**జనగామ రూరల్:** రజకులకు రక్షణ చట్టం చేసి కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పూసల భవన్‌లో జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు అయినా రజకులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఏదునూరి మదార్, కొలిపాక నరసింహ, సాంబరాజు దుర్గాప్రసాద్, చిట్యాల సమ్మయ్య, మిలాపురం ఎల్లయ్య, లోంక ఐలయ్య, పోలాస పద్మాకర్, చల్లగురువుల పరుశరాములురెడ్డి, రాజుల రమేశ్, చెన్నూరు పుల్లయ్య, పాదల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలి పరిశీలన

**లింగాలఘణపురం:** జనగామ–సూర్యాపేట జాతీయ రహదారి వడిచర్ల వద్ద ఈ నెల 20వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో బొలేరో వాహనం కల్వర్టును ఢీకొని భార్యాభర్తలు మృతి చెందిన ఘటన స్థలాన్ని శుక్రవారం జిల్లా అధికారుల బృందం పరిశీలించింది. ఇందులో ఏవీఐ శ్రీనివాస్‌గౌడ్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌హెచ్ మేనేజర్ రంగారావు, ఎస్సై శ్రావణ్‌కుమార్‌ల బృందం సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించారు. రోడ్డు ఏమైన ప్రమాదకరంగా ఉందా.. లేక స్వయంగా అతనే నిద్రమత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదం జరిగిందా అనే అంశాలను పరిశీలించి నివేదిక అందజేశారు. రోడ్డు బాగానే ఉన్నప్పటికి ప్రమాదానికి కారణం నిద్రమత్తేనని నిర్ధారించినట్లు చెప్పారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**దేవరుప్పుల:** తాటిచెట్టుపై నుంచి ప్రమాదశాత్తు కింద పడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన నీర్మాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు వడ్లకొండ రాములు రోజువారిగా గురువారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కి కల్లు గీసి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. నడుం విరిగి తీవ్ర గాయాలైన రాములును సహచర గీత కార్మికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. వారు వెంటనే హైదరాబాద్ నాగోల్‌లోని సుప్రజ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన రాములుకు ప్రభుత్వం మెరుగైన చికిత్స చేయించి ఆదుకోవాలని గ్రామ గీత కార్మిక సంఘం నాయకులు కోరుతున్నారు.

# విజయవంతం చేయండి

**జనగామ రూరల్:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ఎస్ రాజు అధ్యక్షతన పట్టణంలోని ఉమాపతి భవన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి మహమ్మద్ అంకుషావలి, రాష్ట్ర కౌన్సిలర్ ఓ.యాదగిరి, లక్ష్మయ్య, వజ్రయ్య, రాజారెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మణ్ జీ,శ్రీరామ్, రమేశ్ , రాజేందర్ కుమార్ పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారంలో దాటవేత ధోరణి విడనాడాలి**

**తరిగొప్పుల:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో దాటవేత ధోరణిని రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలని, వెంటనే వాటిని పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్ప రాంరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నేడు(శనివారం) జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. శివరాం, నాగార్జునరావు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కరించాలి**

**పాలకుర్తి టౌన్:** విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కారించాలని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు ఎండీ షరీఫ్, ఇమ్మడి అశోక్, ఎస్ శేషగిరిరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో 23వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే మహా ధర్నా వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. బాబయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటనర్సయ్య, సూర్యప్రకా, బుచ్చయ్య, కమలాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మంజుల, శ్రీలత పాల్గొన్నారు.

# తీజ్ ఉత్సవాలతో ప్రకృతి పరిరక్షణ



తీజ్ ఉత్సవాల్లో ధన్వంతి, లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు

**దేవరుప్పుల:** లంబాడీ యువత ఆడే తీజ్ ఉత్సవాలతో ప్రకృతి పరిరక్షణకు బాటలు పడుతాయని ఉమ్మడి వరంగల్ మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు లాకావత్ ధన్వంతి లక్ష్మీనాయణనాయక్ అన్నారు. శుక్రవారం నల్లకుంట తండాలో తీజ్ ఉత్సవాల్లా వారు పాల్గొని మాట్లాడారు. లంబాడీ యువత మంచపై మొలక అల్లి పచ్చదనం (నారు) వచ్చేదాక ఆటపాటతో సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నల్లకుంట తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్, నాయకులు బానోత్ భాస్కర్, మహేందర్, నరేందర్‌రనాయక్, ఆయా గిరిజన జీపీ గ్రామాల పార్టీ అధ్యక్షులు ధర్మ భూక్య యాద, రవీందర్, నర్సింహ, యాకన్న, గుగులోత్ రాజేందర్, బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యతకు 'ఉల్లాస్'

**జఫర్‌గఢ్:** ప్రతీ ఒక్కరిని అక్షరాస్యులుగా తయారు చేసేందుకు ఉల్లాస్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి రఘునందన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏపీఎం కుమారస్వామి అధ్యక్షతన శిక్షణ శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**సన్మానం**



**జనగామ:** జనగామ మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలను చేపట్టిన డి.మహేశ్వర్ రెడ్డిని టీఎన్జీవోస్ పట్టణ కార్యదర్శి మల్లిగారి మధు, పురపాలిక మేనేజర్ జి.రాములు, వార్డు ఆఫీసర్లు, ఉద్యోగులు శుక్రవారం సన్మానించారు. ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించారు.

**జీపీ కార్యదర్శికి..**

**చిల్పూరు:** గ్రామ కార్యదర్శిగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ తక్షణమే పరిష్కరించడంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన పల్లగుట్ట కార్యదర్శి బాపునాయక్‌ను పీహెచ్‌డీ స్కాలర్ డాక్టర్ జీడి రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.

**యూరియా కోసం నిరీక్షణ**

**జనగామ:** జిల్లా కేంద్రం మున్సిపల్ రోడ్డులోని రైతు ఆగ్రో సేవా కేంద్రం వద్ద రైతులు యూరియా బస్తాల కోసం శుక్రవారం బారులుదీరారు. పట్టాదారు పుస్తకం ఆధారంగా యూరియా బస్తాలను ఇవ్వడంతో రైతులు కొద్ది సేపు నిరీక్షించాల్సి వచ్చింది.

**వాటర్ ఫిల్టర్‌కు మరమ్మతు**

**బచ్చన్నపేట:** కేసిరెడ్డిపల్లి గ్రామంలో జీపీ వాటర్ ఫిల్టర్ రిపేరుకు రాగా, గ్రామ వాసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మల్లవరం వెంకటేశ్వర్లు రెడ్డి మరమ్మతు చేయించారు. గాలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కరించాలి**

**జనగామ రూరల్:** పట్టణంలోని 3వ వార్డు సమస్యలకు నిలయంగా మారిందని, వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా నాయకుడు బూడిద గోపి కోరారు. ఈ మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

**కాల్వకు మరమ్మతు**

**బచ్చన్నపేట:** కొడవటూర్ చెరువులోకి గోదావరి జలాల వచ్చేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు, కొడవటూర్ మాజీ సర్పంచ్ సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం లక్ష్మాపూర్ శివారులోని గోదావరి డెలివరీ పాయింట్ నుంచి నీరు కొడవటూర్ చెరువులోకి వెళ్లే కాల్వ మరమ్మతు పనులను చేయించినట్లు తెలిపారు.

## సంక్షిప్త సమాచారం

**పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి**

**జనగామ రూరల్:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాదల లవకుమార్, దాసగాని సుమ డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. ఈ మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

**గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి**

**బచ్చన్నపేట:** కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బండకింది బాల్ నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

**పరామర్శ**

**స్టేషన్‌ఘన్‌పూర్:** తాటికొండ గ్రామానికి చెందిన అక్కనపెల్లి మల్లయ్య గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని శుక్రవారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి పరామర్శించారు. మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి రూ.5వేల సాయం అందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన దేశిని లలిత ఇటీవల మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు.

**హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి**

**పాలకుర్తి టౌన్:** గిరిజన తండాల్లో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు లావుడ్యా అనిల్ చౌహాన్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో విద్యార్థి సేన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన తండాల్లో మలేరియా వైరల్ ఫీవర్ రాకుండా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.

**కమ్యూనిటీహాల్ నిర్మాణానికి నిధులు మంజూరు**

**జఫర్‌గఢ్:** ఓబులాపూర్ గ్రామ గౌడ కమ్యూనిటీ హాల్‌కు ఎంపీ నిధుల ద్వారా 10 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కాగా, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు, కులస్తులు మండలానికి వచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం శాలువలతో ఘనంగా సత్కరించారు.

**నానో ఎరువుల వాడకంతో రైతులకు మేలు**

**జఫర్‌గఢ్:** నానో ఎరువు వాడితే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారి కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మోహనకృష్ణ ఎరువుల షాపు వద్ద నానో ఎరువుల వాడకంపై కరుణాకర్‌రెడ్డి శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు.

**ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు అందించాలి**

**జనగామ రూరల్:** తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు అందించాలని ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గండి నాగరాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం సీఎంఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

**దుకాణంలోకి దూసుకొచ్చిన వాహనం**

**జనగామ:** పట్టణంలోని గ్రేయిన్ మార్కెట్ రూట్‌లో ఓ వాహనం అదపు తప్పి అతి వేగంగా ఓ దుకాణంలోకి దూసుకు రావడంతో వ్యాపారికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రెయిన్ మార్కెట్ ఏరియా కాలనీకి చెందిన వ్యాపారి నర్రకృష్ణారెడ్డి ఉదయం సిమెంటు షాపు తెరిచేందుకు గేటు ఓపెన్ చేసిలోపలకు వెళ్లే సమయంలో మార్కెట్ వైపు నుంచి అతివేగంగా దూసుకు వచ్చిన తవేరా వాహనం షాపులోకి దూసుకొచ్చింది. అదే సమయంలో గేటు వద్ద ఉన్న కృష్ణారెడ్డిని వాహనం ఢీ కొనడంతో రెండు కాళ్లు విరిగిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే క్షతగాత్రుడిని జిల్లా ప్రధాన జనరల్ ఆస్పత్రికి తరలించారు.

# గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

**రఘునాథపల్లి:** గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో వివిధ గ్రామాల యువకులు, మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై దూదిమెట్ల నరేష్, మార్కెట్ డైరెక్టర్ ఎండి బాషుమియా, యాకుబ్, నర్సిరెడ్డి, బర్మ సత్తయ్య, తిప్పారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించాలి**

**చిల్పూరు:** ఈనెల 27 నుంచి నిర్వహించే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం వినాయక మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బచ్చన్నపేట:** మండలంలోని అన్ని గ్రామాల్లో గణేశ్ నవరాత్రి త్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని నర్మెట సీఐ అబ్బయ్య అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేశ్ మండపాల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఎస్సై ఎస్కే అబ్దుల్ హమీద్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

**మండపాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి**

**లింగాలఘణపురం:** గణేశ్ మండపాలు ఏర్పాటు చేసుకొనేవారు పోలీసుస్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామాల్లో గణేశ్ మండపాలు ఏర్పాటు చేసే భక్తులు భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని, మండల ఏర్పాటుపై తగిన సూచనలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోలీసుల అదుపులో బ్యాటరీ దొంగలు?

- గ్రామస్తులు వెంబడించడంతో ప్రమాదానికి గురి

**లింగాలఘణపురం:** ట్రాక్టర్ బ్యాటరీల దొంగతనాలకు పాల్పడుతున్నారనే అనుమానాస్పద వ్యక్తులను జీడికల్ సమీపంలోని బురుజుబావి గ్రామస్తులు శుక్రవారం రాత్రి వెంబడించగా ట్రాలీ ఆటోలో తప్పించుకునేందుకు ప్రయత్నించగా క్లోం వద్ద ప్రమాదానికి గురై గాయాలైన వారిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు వెంటనే స్పందించి వారిని 108లో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వివరాలు.. బురుజుబావి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ట్రాలీ ఆటోను గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానికి అనుమానం వచ్చి మరో యువకుడిని తోడుగా తీసుకుని జీడికల్ వద్దకు చేరుకుని ఆటోను గుర్తించి వెంబడించారు. జనగామ వైపు వెళ్తున్న ఆటోను ఓవర్‌టేక్ చేస్తుండగా ఆటో సైడ్ ఇవ్వకపోవడంతో బైక్‌పై వస్తున్న బురుజుబావి యువకుడు క్లోంలోని స్నేహితుడికి ఫోన్ చేసి ఆటోను ఆపాలనడంతో క్లోం వద్ద రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్‌ను నిలిపారు. దీంతో ట్రాలీ ఆటో తప్పించుకొనేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులు క్లోంలో సందు ఉందనుకుని అందులోనికి పోనివ్వడంతో రోడ్డు లేక అక్కడే ఆగి ప్రమాదానికి గురైంది. దీంతో ఓ వ్యక్తి తలకు గాయాలు కావడంతో వెంబడించిన బురుజుబావి యువకులు, క్లోం గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా సదరు ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై ఎస్సై శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నామని, పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని చెప్పారు.